మంత్రి సురేఖకు వినతి

విశ్వంభర, షాబాద్ : షాబాద్ మండలం కొమర బండ గ్రామంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ , ఆలయ కమిటీ సభ్యులు మరియు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ ఆద్వర్యంలో కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉంది కావున ఈ ఆలయ పునర్నిర్మాణం కోసం CGF నిధులు మంజూరూ చేయాలని కోరుతూ *తెలంగాణ రాష్ట్ర అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖని మర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న ఆలయకమిటీ చైర్మన్ వెంకటయ్య , మాధవ రెడ్డి , సత్యనారాయణ , రాణి నరహర చారి , ఆయా గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ కమిటీ మెంబర్ సునీత సత్తయ్య , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్

విశ్వంభర, పరిగి: పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గం లో స్థానం కల్పించాలని మంగళవారం పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి కుటుంబ సభ్యులు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన్న గారి పరశురాం రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ఆకాంక్షించినట్లు తెలిపారు.

భూ కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలి

విశ్వంభర, హనుమకొండ : వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం ఉర్సు ప్రాంతానికి చెందిన దళితుడైన పోలె కుమారస్వామి భూమిని కబ్జా చేసి కులం పేరుతో దూషించి ఆత్మ హత్య యత్నం చేసుకోవడానికి కారకులైన భూకబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం భూ కబ్జాదారుల ఆగడాలకు తట్టుకోలేక పెట్రోల్ పోసుకొని 80 శాతం కాలిన గాయాలతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలేపాక కుమారస్వామిని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన పరామర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడి భూమిని భూకబ్జాదారులు కబ్జా చేయడంతో పాటు ఆయనను కులం పేరుతో దూషించి చంపుతామని బెదిరించడంతోపాటు మానసికంగా వేధించడం వలన పోలేపాక కుమార స్వామి ఆత్మహత్య ప్రయత్నానికి పూనుకున్నాడని ఆయనకు ఏదైనా జరిగితే భూ కబ్జాదరులే బాధ్యత వహించాలని హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండ సురేఖ,జిల్లా కలెక్టర్ సత్య శారద వెంటనే స్పందించి బాధితుడిని పరామర్శించాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది,ఏబీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్,డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొలుగూరి రమేష్‌కు ఘన నివాళులు



విశ్వంభర, దేవరుప్పుల : దేవరుప్పుల మండలం,కామారెడ్డి గుడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మొలుగూరి రమేష్(55) గత కొన్ని రోజులుగా ఓ ప్రయివేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి. వారి వెంట బిఆర్ఎస్ మండల నాయకులు ,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గం తోనే సమస్యలు పరిష్కారం

విశ్వంభర, రామన్నపేట: రాజీ మార్గమే రాజమార్గం అని, ఈ నెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన సమన్వయం మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ, క్షణికావేశంలో కొన్ని నేరాలు చేస్తుంటారని ఆ నేరాలను గుర్తించి నేరస్తుల, ఫిర్యాదుదారుల సమయాన్ని కాపాడుకునే విధంగా రాజీమార్గమే రాజమార్గమని, ఆ విధంగా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు లోక్ అదాలత్ ను వినియోగించుకునే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కాక్రమంలో రామన్నపేట ఎస్ఐ పి.మల్లయ్య, మోత్కూర్ ఎస్ఐ నాగరాజు, అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తటూరులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

విశ్వంభర, రామన్న-పేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఉత్తటూర్ గ్రామంలో 87 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. 400 నుండి 600 చదరపు అడుగుల లోపు ఇల్లు నిర్మించాలనే నిబంధనల మేరకు అధికారులు 62 ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోశారు. ఇందులో 36 ఇండ్లు బునాది (బేస్మెంట్) వరకు, 6 ఇండ్లు పై కప్పు వరకు పూర్తయినవి. బేస్మెంట్ వరకు పూర్తయిన 28 లబ్ధిదారులకు 1 లక్ష రూపాయల చొప్పున, పైకప్పు గోడల వరకు పూర్తయిన వారికి 2 లక్షల చొప్పున ప్రభుత్వం బిల్లులు చెల్లించింది. ముమ్మరంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన రామన్నపేట మండల ఎంపిడిఓ యాకుబ్ నాయక్ లబ్ధిదారులకు నిబంధనల మేరకు ఇల్లు త్వరితగతిన నిర్మించాలని సూచించడం జరిగింది. అలాగే ఇసుక సరఫరా అంశాలను పర్యవేక్షణ చేశారు. లబ్ధిదారులు వారి సొంతింటి కల నెరవేరుతుండడం, బిల్లులు వెంటవెంటనే రావడం సంతోషంగా ఉందని తెలియజేశారు.

42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

- అన్ని రాజకీయ పార్టీలు తమ విదానాన్ని ప్రకటించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు మరియు దేశవ్యాప్త కులగణన అంశాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 36 బి.సి సంఘాలు, 40 కుల సంఘాలు హైదరాబాద్ కాచిగూడ లో బీసీ నాయకుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య , శాసనమండలి ప్రతిపక్ష నేత స్పీకర్ మధుసూదన చారి హాజరయ్యారు. ఈ సమావేశానికి గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి హాజరైన వివిధ 40 కుల సంఘాల, 40 బి.సి సంఘాల నాయకులు, బీసీ ఉద్యమకారులు కూడా ఈ క్రింది అంశాలపై చర్చించడం జరిగింది. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , శాసనమండలి ప్రతిపక్ష నేత స్పీకర్ మధుసూదన చారి మాట్లాడుతూ తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు చట్టపరమైన హామీతో కల్పించాలని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్లు, జిల్లా పరిషత్లు, మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్లలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానం అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదు. ప్రతి పక్ష పార్టీలు బి.సి రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరారు.బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంపామన్నారు. దీనిని కేంద్రంకు పంపవలసిన అవాసామ్ లేదు వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు.స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 7374వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగం లోని ఆర్టికల్ 243D6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు EWO కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. కావున తమరు జోక్యం చేసుకొని వెంటనే జిఓ తీసి ఎన్నికలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఒక వేళ ఎవరైనా కోర్టుకు వెళితే గట్టిగా వాదిస్తే కేసు గెలుస్తుంది. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా రాడో పేడో బి.సి సంఘాలు చూసుకుంటారు. జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం.. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది. 42 శాతంకు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. "హక్కు యుంటే అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తే అగ్రా కులాలకు డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటి 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవు.భారత ప్రభుత్వం 2026 అక్టోబర్ జమ్మూ కశ్మీర్, లదాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్లలో జనగణనతో పాటు కులగణన ప్రారంభించనుంది. మిగిలిన ప్రాంతాలలో 2027 మార్చి నుంచి ఈ ప్రక్రియ జరుగుతుందని ప్రకటించింది. అయితే, ఈ ప్రక్రియను త్వరగా ముగించడానికి కేంద్ర ప్రభుత్వ పునరాలోచించాలని 2027 వరకు పొడిగించకుండా, 2026లోనే దేశవ్యాప్తంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా బీసీలకు సామాజిక న్యాయం త్వరితగతిన దక్కడమే కాక, రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాల అమలులో సమర్ధత సాధ్యమవుతుందని అన్నారు. కులగణన నిర్వహణకు స్పష్టమైన రూట్ మ్యాప్ను రూపొందించాలని, దీనికి సంబంధించి ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని, ఈ ఉపసంఘం కులగణన ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం మరియు సమర్థతను నిర్ధారించాలని, 2021 జనగణన కోసం కేంద్రం రూ. 8,754.23 కోట్లు కేటాయించిన ప్రభుత్వం నేపథ్యంలో, ఈ కులగణనకు అవసరమైన నిధులు, శిక్షణ మరియు సాంకేతిక వనరులను సమకూర్చడంలో ఎటువంటి ఆటంకం లేకుండా త్వరగా చేపట్టాలని కోరారు.

గణాంకాలతో సామాజిక న్యాయం సాధ్యం..

భారతదేశంలో బీసీల జనాభా దాదాపు 52% ఉన్నప్పటికీ, వారికి రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక రంగాలలో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని. 2026లో కులగణన పూర్తి చేయడం ద్వారా బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ మరియు సంక్షేమ పథకాలలో పాలు పంచుకునే అవకాశం కల్పించవచ్చని అన్నారు.రిజర్వేషన్లు పెంపుదలపై రాజకీయ పార్టీ తమ విధానాన్ని ప్రకటించాలి. ఎన్నికలు వెంటనే జరపాలని కొన్ని పార్టీలు సవాలు విసురుతున్నారు. ఎన్నికల కోసం కాదు. బీసీ రిజర్వేషన్ పెంచడం కోసం సవాల్ విసిరాలాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు 42శాతం కు పెంపుదల విషయం అన్ని బీసీ సంఘాలు ఒకే మాట మీద ఉన్నవి. చాలామంది బీసీ నాయకులు పెంచకపోతే ఆమరణ నిరాహార దీక్ష తెలుపుతామని నిర్ణయించాం.గుజ సత్యం మాట్లాడుతూ ఈ డిమాండ్లను నెరవేర్చడం ద్వారా బీసీ సమాజానికి సామాజిక న్యాయం అందించడమే కాక, రాజ్యాంగబద్ధమైన సమానత్వ సూత్రాలను బలోపేతం చేయవచ్చని అన్నారు.ఈ సమావేశంలో గుజ్జ సత్యం, నీల వెంకటేష్, జిల్లాపల్లి అంజి, కోలా జనార్ధన్, మణికంఠ, అనంతయ్య, రాజేందర్, రాజు నేత, పగిళ్ళ సతీశ్, మోదీరాందేవ్, నరేశ్ గౌడ్, శివ యాదావ్, లింగ ముదిరాజ్, శారద గౌడ్, లక్ష్మి, లతా, మల్లేశ్ పటేల్, బాలయ్య, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

విశ్వంభర, హనుమకొండ : హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న రోగుల సహాయకుల భవనం, బ్లడ్ బ్యాంక్ ప్రధాన గేట్ పక్కన ఉన్న ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రసూతి ఆసుపత్రిలో ఓపి సేవలను, స్కానింగ్ రూమ్, ప్రసవానంతర వార్డు లను పరిశీలించారు. ప్రసవానంతర వార్డు లోని బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని సెమినార్ హాల్ లో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న పేషంట్ బెడ్ల సంఖ్య, రోజుకు ఓపీ సేవలకు వస్తున్న వారి సంఖ్య, ఇప్పుడున్న వసతులు, వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి నిర్వహణకు వస్తున్న బడ్జెట్, తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతల సంఖ్య ఎక్కువగా ఉంటున్నందున ఆస్పత్రి నిర్వహణ బాగుండాలని అన్నారు. ఆసుపత్రిలో తాగునీరు , పారిశుధ్య నిర్వహణ బాగుండాలన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా ఒక పాథాలజిస్ట్ అందుబాటులో ఉండే విధంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోనాటల్ విభాగం ఉన్నందున అందుకు సరిపోను మందులు, వైద్య ఉపకరణాలు ఉండాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు తమకు అందించినట్లయితే ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఔషధాలు పంపిణీకి సంబంధించి సెంట్రల్ డ్రగ్ స్టోర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాసెక్టమి శిబిరాలను నిర్వహించాలని , అలాగే డాక్టర్లకు డబుల్ పంక్చర్ లాప్రోస్కోపీ సంబంధించిన శిక్షణ అందించాలని వైద్య అధికారులకు సూచించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి, వసతులు కల్పనకు తగిన ప్రతిపాదనలు వైద్యాధికారులు అందజేయాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రి బెడ్ల సంఖ్య, భర్తీ చేయాల్సిన వైద్యులు, సిబ్బంది సంఖ్య, ఇతర వసతులను కల్పించేందుకు సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం కేటాయించే నిధులను అవసరమైన ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కు వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ప్రసూతి, వైద్య సేవలు నిమిత్తం ఎక్కువ మంది వచ్చే విధంగా కృషి చేయాలని ఆస్పత్రి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు అయ్యేవిధంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ప్రసూతి సేవలు పొందేవిధంగా వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి బడ్జెట్, అభివృద్ధి, మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, వసతులు, బడ్జెట్, వైద్యులు సిబ్బంది, తదితర అంశాలను సమీక్షా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఆసుపత్రి కి కావాల్సిన మౌలిక వసతుల గురించి ప్రతిపాదనలు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. వారం పదిరోజుల్లోవైద్య ఆరోగ్య శాఖ మంత్రి రానున్నారని అన్నారు. ఆసుపత్రి కి సంబంధించిన వివరాలతో ఎమ్మెల్యే లతో కలిసి ముందుగా వైద్య ఆరోగ్య మంత్రి ని, ఆ తదుపరి సీఎం దృష్టి కి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం 2009లో జరిగిందని, ఇప్పుడు 16 ఏళ్ల తరువాత మళ్ళీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల ఫలితాలను త్వరలోనే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు చెక్ : కే ఎల్ ఆర్

విశ్వంభర, మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ 1, 2 మీటింగ్స్ లో పార్టీ అధ్యక్షులు, కార్యవర్గం ఎంపికపై చర్చిస్తామని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో భూ సహా ఇతర సమస్యల పై అనేక మంది కేఎల్ఆర్ ను కలిశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టనున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ఇందిరమ్మ కమిటీలదే ఫైనల్ అని మరోసారి స్పష్టం చేశారు. మధ్యలో ఆగిన ఇళ్లు, 50 100 గజాల్లో కట్టే ఇళ్లకు ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను హౌసింగ్ డిపార్ట్మెంట్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కిచ్చెన్న చెప్పారు.ఫింగర్ ప్రింట్ తూకం మిషన్ కు మధ్య బ్లూటూత్ స్పీడ్ పెరిగిందని రేషన్ డీలర్లు కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫింగర్ ప్రింట్ ఇబ్బందులను పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను లక్ష్మారెడ్డి పరిష్కరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అనేక సమస్యలతో తుక్కుగూడ కార్యాలయం కిక్కిరిసింది. ఓపికగా దరఖాస్తులు తీసుకుంటూ అధికారులు, నేతల మాట్లాడి సిబ్బందికి పలు సూచనలు చేశారు కేఎల్ఆర్.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

విశ్వంభర, నిజామాబాద్ : ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం గుత్ప గ్రామం వాస్తవ్యులు బేబీ శివాన్షి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం గాంధీ హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి విన్నవించడంతో వారు స్పందించి స్వయానా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1,50,000/ రూపాయలు వారి కుటుంబ సభ్యులకు LOC కాపీని ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి దంపతులు అందజేశారు. ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి దంపతులకు బాధితుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాలో మమ్మురంగా గ్రామ రెవెన్యూ సదస్సులు

విశ్వంభర, మహబూబాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, జిల్లాలో గ్రామ రెవెన్యూ సదస్సులు మమ్మురంగా కొనసాగుతున్నాయి, గత ధరణి పోర్టల్ ద్వారా ఎలాంటి మార్పులు, చేర్పులు చేయలేని పరిస్థితులు గతంలో ఉండేవి ప్రస్తుతం సామాన్య రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు విధానం వివిధ రూపాలలో తీసుకోవడం జరుగుతుంది.జిల్లాలో అన్ని రెవెన్యూ గ్రామాలలో ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం 4 వరకు ఈ సదస్సులు కొనసాగుతున్నాయి, రెవెన్యూ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దరఖాస్తుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి గ్రామ సభలను నిర్వహిస్తుంది. జిల్లా యంత్రాంగం,సంబంధిత తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక హెల్ప్ డే స్కూలు ఏర్పాటు చేసి రైతులకు ముందస్తు సమాచారం అందించి గ్రామసభల నిర్వహణకు ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకుంటుంది.

కిస్మత్ పూర్ లో చిన్నారులు కర్ర సాము ప్రదర్శన

విశ్వంభర, రాజేంద్రనగర్ : రాజేంద్రనగర్ మండల పరిధిలోని కిస్మత్ పూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ద్వార ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని పురస్కరించుకొని చిన్నారులకు కర్ర సాము శిక్షణ తరగతులను నిర్వహించారు. దాదాపు 45 రోజులపాటు కోచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కర్రసాము శిక్షణ తరగతులను నిర్వహించారు. ఏప్రిల్ 30వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఈ శిక్షణ తరగతుల్లో మొత్తం 180 మంది చిన్నారులు శిక్షణ పొందారు. శిక్షణ పొందిన వారికి ద్వార ఫౌండేషన్ ఫౌండర్ నిరుడు పవన్ సాయి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ముగింపు కార్యక్రమం సందర్భంగా కిస్మత్పూర్ లోని పాఠశాల ఆవరణలో విద్యార్థుల ప్రదర్శించిన కర్రసాము విశేషంగా ఆకట్టుకుంది. చిన్న పిల్లల నుండి పెద్ద వారు సైతం ఈ కర్ర సాము శిక్షణలో పాల్గొని ప్రదర్శించారు.

భూభారతి రెవెన్యూ సదస్సుకు 208 దరఖాస్తులు

విశ్వంభర, ఆమనగల్లు: భూభారతి రికార్డ్స్ ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ చట్టం 2025 లో భాగంగా రెవెన్యూ సదస్సులు ఆమనగల్ మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు లు ఆమనగల్ రెవెన్యూ గ్రామమునకు సంబంధించిన అమంగల్ రైతు వేదిక లో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా మంగళవారం రైతుల నుండి 153 దరఖాస్తులను స్వీకరించామని ఆమనగల్ గ్రామం లో రెండు రోజుల నుంచి రెవెన్యూ సదస్సులో ఇప్పటిదాకా 208 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించబడ్డాయని తెలిపారు.నేడు సింగంపల్లి రెవెన్యూ గ్రామమునకు సంబంధించి రెవెన్యూ సదస్సు ఉంటుందని ఆమనగల్లు తహసిల్దార్ లలిత తెలియజేశారు.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కు సన్మానం

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన ఒక వ్యక్తిగత (ప్రైవేట్) కార్యక్రమానికి విచ్చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని రామన్నపేట పట్టణ కాంగ్రెస్ తరపున శాలువా కప్పి సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు వనం నరసింహ, కేశవ్ దాస్, వెంకటేశం, గొలుసుల ప్రసాద్, మహమ్మద్ రిజ్వాన్, మచ్చగిరి, మొహమ్మద్ ఆరిఫ్, లవణం సాయి, కందుల శివ, నంగునూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.